# మోడి @20 ఏళ్లు

## స్వప్నించాడు
## సాధించాడు

అనువాదకులు :

జి.వల్లీశ్వర్

ఆకెళ్ల శివప్రసాద్

ములుగు రాజేశ్వరరావు

వి.శశాంక మోహన్

జంధ్యాల శరత్

ఎమెస్కో

# విషయసూచిక

ముందుమాట 7

**లతామంగేష్కర్**

22 కలాల సంగమం – ఈ సంకలనం 11

**మొదటి భాగం**

**ప్రజలే ముందు**

యువతకు మోదీ ఎందుకు ఆదర్శం? 21

**పి. వి. సింధు**

మహిళా శక్తి కొత్త పుంతలు త్రొక్కుతోంది 39

**శోభన కామినేని**

... అదే మోదీ విజయ రహస్యం 55

**సుర్జిత్ ఎస్ భల్లా**

**రెండవ భాగం**

**సమైక్యత, అభివృద్ధి**

మోదీ, అపర భగీరథుడు 75

**అమిష్ త్రిపాఠీ**

ప్రజాస్వామ్యం – కార్యసాధన, ఆశావాద రాజకీయాలు 103

**అమిత్ షా**

ఎన్నికలూ, ప్రచారమూ శాశ్వతంగా మార్చేశారు 129

**ప్రదీప్ గుప్తా**

## మూడవ భాగం

## ప్రతి ఒక్కరి ఆర్థికాస్త్రం - జన్‌ధన్


ఆలోచనలు ఘనంగా ఉండాలి...అమలు వాటికి తగ్గట్లుండాలి 153
**అనంత నాగేశ్వరన్**

భవ్య భారతావనికి బాటలు 177
**అరవింద్ పనగరియ**

సామాన్యుల జీవితాల్లో వెలుగులు ఈ సూక్ష్మ విప్లవాలు 199
**డా.షమికా రవి**

ప్రైవేటు రంగం – దేశ నిర్మాణం 215
**ఉదయ్ ఎస్ కోటక్**


## నాలుగవ భాగం

## పాలనలో పెనుమార్పు


పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక వృద్ధి : సమ్మిళిత కార్యాచరణ 235
**అజయ్ మాథుర్**

ఒడిదుడుకుల్లో ఉన్నప్పుడు గుర్తొచ్చే వ్యక్తి మోడీ 253
**అనుపమ్ ఖేర్**

వ్యవసాయరంగం: బాగుంది, కానీ ఇంకా మెరుగుపడాలి 269
**అశోక్ గులాటీ**

కరోనా మహమ్మారితో ఢీ: ముందు నిలిచి పోరాటం 285
**డాక్టర్ దేవి షెట్టి**

సుపరిపాలనకు సృజనాత్మక భావనగా సాంకేతికత పరిజ్ఞానం 307
**నందన్ నీలేకని**

అనుకుంటే చాలు! అసాధ్యమనేదే లేదు! 321
**నృపేంద్ర మిశ్ర**

జనస్వామ్య నిరూపణ – ప్రజలూ, ఉద్యమాల శక్తి 335
**సద్గురు**

మార్పుల వేళ కళకళ 349
**సుధామూర్తి**

**ఐదవ భాగం**

**భారత్ వసుధైవ కుటుంబకంలో ప్రపంచం**

జాతీయ భద్రతకే పెద్దపీట 367
**అజిత్ దోవల్ కె.సి.**


భారతీయులారా! గర్వపడండి 377
**మనోజ్ లాడ్వా, డా. భరత్ బరాయ్**

దౌత్యనీతిలో మోదీ మార్క్ ! 397
**డాక్టర్ ఎస్. జయశంకర్**

మరికొన్ని స్పందనలు 421

వ్యాసకర్తల పరిచయాలు 429

రిఫరెన్సులు 469



# యువతకు మోదీ ఎందుకు ఆదర్శం?

## పి. వి. సింధు

**భా**రతీయ యువకులను విశేషంగా ఆకర్షించే వివాదరహితులైన కొద్దిమంది ఆదర్శవాదులలో మోదీ ఒకరు. ఈ విషయంలో ఎలాంటి సంశయం లేదు. నేనింకో రకంగా చెప్తాను – ఇవాళ దేశంలో అత్యధిక జనాభా ఆమోదించే, గౌరవించే, గుర్తించే – యువతకు అభిమానపాత్రుడు అయిన – నాయకుడు ఎవరైనా ఉన్నారా అని ఒక చర్చ జరిగితే, ఆ చర్చ అనేకసార్లు అనేక కోణాల్లో జరిగాక కూడా, పోటీదార్లందరినీ త్రోసిరాజని మోదీ మాత్రమే అగ్ర స్థానంలో ఉంటారు.

నేను ఈ వ్యాసాన్ని రాస్తున్నప్పుడు నా మనసులో తలెత్తిన ప్రశ్న ఇది: "ఎందుకని అలాగ?" ఈ ప్రశ్న ఎందుకొచ్చిందంటే మనం సంప్రదాయబద్ధంగా – 'ఎవరు యువతను ఆకర్షించే నాయకుడు?' – అని ఆలోచిస్తే, ఆ సాంప్రదాయక విశ్లేషణను ధిక్కరించేది మోదీ వ్యక్తిత్వం. యువతను ఆకర్షించడానికి మోదీ ఏమైనా యువకుడా? కాదు కదా. పైగా యువతను బాగా ఆకర్షించే సినిమాలు, క్రీడలు, ఆటలు వగైరా రంగాలకి చెందిన వాడు అసలు కాదే. నిజానికి జీవితకాలపు వృత్తి లాంటి రాజకీయాలలో తిరిగే నాయకులు చాలా అరుదుగా యువతను ఆకర్షించే నాయకులై ఉంటారు. అయినప్పటికీ ఆయన ఇప్పటికి 20 సంవత్సరాలుగా ఈ దేశ యువత మనసు గెలుచుకుంటూనే ఉన్నారు. మొట్టమొదట గుజరాత్‌లో చేశారు. అదే పనిని భారతదేశానికి విస్తరించారు. ఆయన ఇంకా ఇంకా అలా చేస్తూనే ఉన్నారు.

చాలా రోజులుగా ఈ ప్రశ్న నా మనసును తొలిచేస్తోంది. కానీ, జవాబు దొరకలేదు. చాలా లోతుగా ఆలోచించాను. అవకాశం దొరికినప్పుడల్లా వేర్వేరు కోణాల్లో అధ్యయనం చేశాను. ఎప్పుడుఈ ఆలోచన వచ్చినా మోదీ మాట్లాడిన ఒక వాక్యం నా మనసులోకి తొంగి చూస్తుండేది.

2017లో స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఎర్రకోట బురుజుల నుంచి మాట్లాడుతూమోదీ అన్న మాటలివి: "ఇక మనం 'చల్తా హై (నడుస్తుంది)' అనే మాటలు వదిలేయాలి. మన ప్రతి